మంగళవారం : 28/07/2009

పాత సంచికలు | ఈ-పేపర్ | క్లాసిఫైడ్స్ | మై ప్రొఫైల్ | రిజిస్టర్ | లాగిన్

సాక్షి

మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.

Fire Fox users download the font

సెర్చ్



Bharat Matrimony
Eg : 21, Reddy Girl
SEARCH

e-paper
click to download

Want a Degree, but Can't Quit Your Job?
Select a Degree
Associate's
Bachelor's
Master's
Certificates
Doctoral
Other
© 2009 NexTag, Inc.



# సిమీ వ్యాలీలో చిన్నారుల 'స్పందన'




సిమీ వ్యాలీ: స్పందన ఫౌండేషన్ వేసవి సెలవుల్లో ప్రవాస తెలుగువారి పిల్లల్లో సామాజిక సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 'చిల్డ్రన్ ఛారిటీ ఫండ్-09' కార్యక్రమం విజయవంతమయింది. పిల్లలు తమ తల్లిదండ్రుల సహాయంతో అందరికి స్పందన ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించి 7500 డాలర్ల విరాళాలు సేకరించారు. ఇలా పోగుచేసిన నిధులతో ఆంధ్రప్రదేశ్‌లో 3300 ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల్ని చదివించేందుకు వినియోగిస్తామని స్పందన ఫౌండేషన్ దక్షిణ కాలిఫోర్నియా విభాగం ప్రధాన కార్యదర్శి పద్మజ కోట్ల తెలిపారు.




విరాళాలు సేకరించిన చిన్నారులకు వైభవ్ తోటపల్లి ప్రశంసాపత్రాలు అందజేశారు. వచ్చే వేసవిలో కూడా విరాళాలు సేకరిస్తామని ప్రవాస బాలలు ఉత్సాహంగా చెప్పారు. తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పద్మజ తోటపల్లి ప్రశంసా పత్రాలిచ్చి అభినందించారు. అందరికంటే ఎక్కువగా విరాళాలు సేకరించి సుధా దావులూరి 'స్పందన స్టార్' అవార్డు అందుకుంది.

గతేడాది నిర్వహించిన కార్యక్రమం ద్వారా 30 మంది పిల్లలను చ దివించడానికి సరిపడా నిధులు పోగవగా, ఈఏడు 250 మందిని చదివించేందుకు విరాళాలు వచ్చాయని పద్మజ కోట్ల తెలిపారు. స్పందన కార్యకర్తలు మాధవి జతవల్లభుల, కమల కావలి, మాధవి పిసుపాటి, శాంతిప్రియ, సుధాకర్ కోట్ల, కావలి రాము తదితరుల సహాయంతో చిల్డ్రన్ ఛారిటీ ఫండ్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించామని ఆమె చెప్పారు.

Back to Listing Page

(0) Comments so far

## కామెంట్స్

Post Your Comments:

Submit

Home | News | Business | Sports | Cinema | Blogs | Gallery
About Us
Entire Contents © 2008 Sakshi
Contact Us